# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
# అభ్యసన ఫలితాలు

**తరగతి : 6** **విషయం : తెలుగు**

## వినడం,మాట్లాడడం
* విని, చదివి తెలుసుకున్న రచనలు, సంఘటనలు మరియు అంశాలపైన చర్చలను కొనసాగించ గలరు. (కథను పూర్తిచేయటం వంటివి)
* వివిధ సందర్భాలలో ఇతరులు మాట్లాడే మాటలను సంభాషణలకు విని తమ స్వంత మాటలలో సంభాషణలలో ఆయా పదాలను వాక్యాలను ఉపయోగిస్తూ మాట్లాడగలరు. రాయగలరు.
* వివిధ సందర్భాలలో ఇతరులచే చెప్పబడిన విషయాలను తమశైలిలో చెప్పగలరు (ఉదా: అంధుడైన వ్యక్తితో జరిపిన యాత్రావర్ణన)
* తన పరిసరాలకి చెందిన జానపద గేయాలు, కథల గురించి తెలుసుకుని చర్చించగలరు.
* విన్న, చదివిన విషయాలు ఉదా: ప్రాంతీయ, సామాజిక సంఘటనలు, కార్యక్రమాలు మరియు వాటి విధివిధానాలను గురించి తడబాటు లేకుండా మాట్లాడతారు, ప్రశ్నిస్తారు.
* రకరకాల ధ్వనులను (ఉదా: వర్షం, గాలి, రైలు, బస్సు, విమానం మొదలైవి) వినడం, ఏదేని పదార్థపు రుచిని వాసనని అనుభవించి దానిని తన స్వంతంగా మౌఖిక, సాంకేతిక భాషలలో ప్రయోగించుతారు.
* తమకు తెలియని విభిన్న భాషలు, కట్టుబాట్లు ఆచారవ్యవహారాలకు సంబంధించిన వ్యత్యాసాలను గురించి మాట్లాడగలుగుతారు.

## చదవడం
* బోధనా భాషలోని వివిధ రచనలను చదవగలుగుతారు.
* పైపైన లేదా స్థూలంగా చదివిన పాఠాలలోని మూల భావనలను అర్థంచేసుకోగలరు.
* ఏదేని పాఠ్యాంశమును సూక్ష్మంగా పరిశీలించి దానిలోనిముఖ్యాంశము లేదా ప్రత్యేకతలను అంచనా వేయగలరు.
* వివిధ సాహితీ ప్రక్రియలలో రాయబడిన (కథలు, నాటకాలు, నాటికలు, లేఖలు) సాహిత్యాన్ని లయబద్ధంగా పాత్రానుగుణంగా స్వరమును పెంచుతూ, తగ్గిస్తూ చదవగలరు.

## రాయడం
* రేడియో, టి.వి., ఇంటర్‌నెట్, సినిమాలలో తాము చూచి, విని తెలుసుకున్న విషయాలను తమ స్వంత మాటలలో రాస్తారు. తమకు నచ్చిన / నచ్చని అంశాలపై వ్యాఖ్యలుచేయగలరు.
* వివిధ సందర్భాలలో ఇతరులు మాట్లాడే మాటలనుసంభాషణలను విని తమస్వంతమాటలలోసంభాషణలలో ఆయా పదాలను వాక్యాలను ఉపయోగిస్తూ మాట్లాడగలరు. రాయగలరు.
* తాము అర్థం చేసుకున్న విషయాలను, తెలిసిన విషయాలను స్పష్టంగా లిఖిత రూపంలో వ్రాయగలుగుతారు.

## పదజాలం
* వివిధ సందర్భాలలో సమయానుసారంగా జాతీయాలు, లోకోక్తులు, పారిభాషిక పదాలను ఉపయోగిస్తూ రాయగలరు.
* కొత్త పదాలు, వాక్యప్రయోగాల పట్ల ఆసక్తి వ్యక్తంచేస్తారు. వాటిని అర్థంచేసుకోవడానికి పదకోశాలను ఉపయోగిస్తారు.

## భాషాంశాలు
* వివిధ సందర్భాలకు తగినట్లుగా వేర్వేరు విరామచిహ్నాలు ఉపయోగిస్తూ రాయగలరు.
* వ్యాకరణాంశాల పట్ల అవగాహనను పెంచుకుంటారు. (భాషాభాగాలు, విభక్తులు, సంధులు, సమాసాలు మొ॥)

## సృజనాత్మకత
* బహిరంగ ప్రదేశాలలో (బస్టాండు, వీధికుళాయి, బావివద్ద, పొలం దగ్గర మొదలగునవి) ఇతరులనుండి విన్న విషయాలను, పరిశీలించిన సందర్భాలను గురించి వ్రాయగలరు.
* బోధనా భాషలోని వివిధ రకాలైన పఠన సామగ్రిని (వార్తాపత్రికలు, పత్రికలు, కథలు, విషయ విశ్లేషణలు, ఇంటర్నెట్‌లో పబ్లిష్ చేయబడ్డ అంశాలు మొదలైనవి) అర్థం చేసుకుంటూ తమ నచ్చిన, నచ్చని అంశాలపై వ్యాఖ్యానం చేయగలుగుతారు.
* విషయాన్ని వివిధ భాషా ప్రక్రియలలోనికి మార్చగలుగుతారు. వర్ణనాత్మకంగా వ్రాయడం, సంభాషణలు,నాటకీకరణ చేయడం మొ॥

## ప్రశంస
* భాషలోని ప్రయోగాలు సూక్ష్మాంశాలను, భాషానిర్మాణాలను, శైలిని గమనిస్తూ దానిని ప్రశంసించగలరు.
(ఉదా: కవితలోని లయ, ప్రాసల గురించి, ఛందస్సు గురించి, కథలు, నాటికలలోని జాతీయాలు, ఛలోక్తులు, లోకోక్తుల గురించి)
* హస్తకళ, చిత్రకళ, వ్యవసాయం, నృత్యంవంటి వివిధ కళారూపాలకు సంబంధించిన విషయాల వివరణలలో వాడే సాంకేతిక పదాలు, వాక్యాలపట్ల జిజ్ఞాసను వ్యక్తపరుస్తూ వాటిని ప్రశంసించగలరు.